నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 17 జూలై 2024
తెలంగాణ ప్రాంతీయం



## రాయల నాగేశ్వరరావుకు
# ఘన స్వాగతం

**చైర్మన్ హోదాలో తొలిసారిగా రాయల ఖమ్మం రాక..**

**పైనంపల్లి నుంచి ఖమ్మం వరకు భారీ ర్యాలీ..**

**గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తెస్తా : రాయల నాగేశ్వరరావు**

**పాలేరు జూలై 16(నినాదం న్యూస్)**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ హోదాలో తొలి సారిగా ఖమ్మం వస్తున్న రాయల నాగేశ్వరరావుకు జిల్లా సరిహద్దు నేలకొండపల్లి మండలం పైనంపల్లి వద్ద కాంగ్రెస్ శ్రేణులు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ, గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తా అని అన్నారు. తనపై నమ్మకం ఉంచి నాకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జిల్లా మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను రైతు బిడ్డగా రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. మరిన్ని నూతన గిడ్డంగులు నిర్మించేందుకు కృషి చేస్తానని రాయల నాగేశ్వరరావు అన్నారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో నేలకొండపల్లి మీదుగా ముదిగొండ మండలం వెంకటాపురం లోని ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అక్కడ తన మాతృ మూర్తి రాయల కమలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి రెడ్డి భవన్‌కు చేరుకున్న రాయల..అక్కడ కొద్దిసేపు కార్యకర్తలతో ముచ్చటించారు. అక్కడ నుంచి మామిళ్ల గూడెం లోని వివిసి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో రాయల పాల్గొన్నారు.







# గుంతల్లో దారేది..?

-మిగతా 2లో

- రహదారి నగరానికి నరకానికాలి ?
- గుంతల మాయంగా మారిన వికారాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి
- ప్రమాదాన్ని పొంచి ఉన్న పట్టించుకోని అధికారులు
- గుండెల్లో గుబులుగా వాహనదారులు
- వెంటనే ఆర్ అండ్ బి అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలి
- టైర్ పంచర్ షాప్ యజమాని మహమ్మద్ ప్రఫ్





# జోరుగా... బంగారు చిట్టీల దందాలు

- మెట్ పల్లిలో అక్రమాలకు అడ్డగా మారిన జ్యూవెలరీ షాపులు
- చోద్యం చేస్తున్న అధికారులు

**మెట్ పల్లి, జూలై 16 నినాదం న్యూస్**

జగిత్యాల జిల్లాలో మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని జోరుగా అక్రమ బంగారు చిట్టి దందాలు సాగుతున్నాయి. సుమారుగా 100 గ్రాముల బంగారం చిట్టికి 150 గ్రాముల కమిషన్ మిగలడమే దీనికి కారణం. కాగా కొందరు జ్యూవెలరీ షాపు వ్యాపారులు అక్రమార్జనకు ఆశపడి కొందరు ముఠాగా ఏర్పడి సుమారు 10 నుండి 15 గ్రూపులకు పైగా ఈ ముఠా ఒక్కొక్క 100 గ్రాముల చిట్టీకి 16 మంది సభ్యులను జమచేసి ఇలా 16 మంది ఉన్న సభ్యుల గ్రూపులు సుమారుగా 60 గ్రూపులు నడుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ముఠా నాయకులు ఒక్కొక్క 100 గ్రాముల చిటికి 150 గ్రాముల కమిషన్ వసూలు చేస్తున్నారు. ఇలా అక్రమ సంపదకు ఆశపడిన కొందరు జ్యూవెలరీ వ్యాపారులు సుమారు 60 గ్రూపుల వరకు నడిపిస్తూ వీరు వీరి వ్యాపారాన్ని మూడు పూవులు ఆరు కాయలుగా సాగిస్తూ కోట్ల రూపాయలకు పడగెత్తుతున్నారు.

ఇటీవల పేరు మోసిన జ్యూవెలరీ షాప్ యజమాని బంగారు చిట్టి వ్యాపారం చేసే కోట్ల రూపాయలకు ఎగనామం పెటి పారిపోయి ఐపీ కేసులు వేశారు. దీనితో చిట్టి సభ్యులు కొందరు ఎటు పాలుపోక గుండెపోటుకు, ఆత్మహత్యాయత్నాలకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి అక్రమ బంగారం చిట్టి జీరో చిట్టి వ్యాపారులపై చర్యలు తీసుకొని డివిజన్ పరిధిలో వున బాధితులకు న్యాయం చేయాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# నేలకొండపల్లి రైతు వేదికలో రైతు నేస్తం 'వీసీ'

**పాలేరు జూలై 16(నినాదం న్యూస్)**

నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి రైతు వేదికలో ట్రయల్ రన్‌లో భాగంగా రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో శాస్త్రవేత్తల సలహాలు సూచనలు కార్యక్రమము నిర్వహించారు. రైతు నేస్తం కార్యక్రమంలో వానాకాలంలో వివిధ పంటల ఎరువుల యాజమాన్యం గురించి ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్ఎఆర్ఎస్ తోర్నాల డా.ఎస్. శ్రీదేవి వివరించారు. ఎరువులను సరైన పద్ధతిలో సరైన మోతాదులో వాడి ఖర్చు తగ్గించి అధిక దిగుబడి సాధించాలని తెలిపారు. భాస్వరం ఎరువులను దుక్కిలో మాత్రమే వేయాలని నత్రజని, పొటాష్ ఎరువులను దుక్కిలోను అదే కాకుండా పై పాటుగా కూడా వేయాలని సూచించారు. వరిలో పంటలో 20 కేజీల జింక్ సల్ఫేట్ దుక్కిలో వేయాలని మళ్ళీ పంట మధ్యలో జింకు లోపం కనబడితే చెలామిన్ జింక్ వేయాలని సూచించారు. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు మొగిపురుగు, గొట్టాల పురుగుకు తప్పనిసరిగా వాడాలని సూచించారు. పసుపు పంటలో ఎరువుల యాజమాన్యం గురించి డాక్టర్ పి. శ్రీనివాస్ శాస్త్రవేత్త పసుపు పరిశోధన స్థానం



కమ్రునేపల్లి, నిజామాబాద్ వివరించారు. పసుపు పంటలో కూడా ఎరువులను సరిగా వాడడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర, మండల వ్యవసాయ అధికారిని డి.అరుణ కుమారి, ఎఈఓలు ఎం.దుర్గా భవాని, ఎం.రామకృష్ణ, బి.శిరీష, బి.శశిరేఖ, ఐ.ఉదయ్ కిరణ్ ,బి. వెంకటేష్ ఏ.అరవింద్ పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రైతులకు ఎరువుల యాజమాన్యంలో సరైన మెలుకువలు పాటించాలని విజయచంద్ర తగు సూచనలు చేశారు. ఇకనుంచి ప్రతి మంగళవారం నేలకొండపల్లి రైతు వేదికలో ఉదయం 9:30 గంటలకు రైతులందరూ రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

**ఫెర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు**

సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర నేలకొండపల్లి చెరువు మాదారం మంగాపురం తండా గ్రామాలలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రైతుకు ఎరువులు ఎం ఆర్ పి ధరలకు మించకుండా అమ్మ రాదని, పిఓఎస్ మిషన్ ద్వారా బిల్లు పుస్తకం మరియు ఫిజికల్ బ్యాలెన్స్ సమానంగా ఉండాలని సూచించారు.



# గుంతల్లో దారేది ?

**చేవెళ్ల జూలై 16 (నినాదం న్యూస్):-**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ ముందు గల హైదరాబాద్ టు వికారాబాద్ జాతీయ రహదారిలో వర్షాకాలం వస్తే చాలు భారీగా వర్షంపు నీరు నిండి పెద్ద గుంతలా మాయంగా మారింది. ఈ దారి నగరానికా ? నరకానికా అన్నట్టుగా తయారయింది. రోడ్డు పక్కనే ఉన్న టైర్ పంచర్ షాప్ యజమాని మహమ్మద్ అష్రఫ్ మంగళవారం చేవెళ్ల (నినాదం న్యూస్) ప్రతినిధితో మాట్లాడుతూ మా షాపు ముందు గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పూర్తిగా కృంగి కృంగిపోయిందని,వర్షాకాలంలో వర్షపు నీరు భారీగా ఇక్కడే నిలవడంతో కృంగిన రోడ్డుపై భారీ లోడ్ లతో కలిగిన వాహనాల రాకపోకలతో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయని,ఈ రోడ్డుపై కొత్తగా ప్రయాణం చేసే వాహనదారులు అనేకసార్లు ఆ గుంతలలో పడి గాయాల పాలయ్యారని,అదృష్టం బాగుండి ఎవరి ప్రాణాలు పోలేవని,ఆర్టీసీ బస్సులు భారీ లోడు కలిగిన లారీలు అయితే ఆ గుంతలలో ఒక్కవైపు ఒరుగుతున్నాయని,చూస్తున్న మాకు ఆ వాహనాలు కింద పడతాయేమో నన్న భయం కలుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం మేము మా తోటి మిత్రులు కలిసి ఈ గుంతలలో ఇసుక కంకర వేసి పూడుస్తున్నామని,ఈ వర్షపు నీరు నిలువకుండా ఉండేందుకు రోడ్డు ప్రక్కన నుండి కాలువ నైన తీయాలి లేదా కృంగిన రోడ్డును మరమ్మతులు చేసి హైట్ చెయ్యాలని కోరారు. లేకపోతే వాహనదారుల ప్రాణాలకే ప్రమాదమని,ఇదే రోడ్డుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ కు,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్‌కు చేవెళ్లలో పనిచేసే అధికారులు రాజకీయ నాయకులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారని మరి వారికి ఈ సమస్య కనబడడం లేదేమోనని,ఎవరి ప్రాణాలు పోతే మాకు ఎందుకులే అన్నట్టుగా చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారని, ఇది ఎవరి ఇంటి ముందు ఉన్న సమస్య కాదు సార్ 24 గంటలు వాహనదారులు ప్రయాణిస్తున్న రహదారి కాబట్టి రాజకీయ నాయకులు ప్రత్యేక చొరువ తీసుకొని ఆర్ అండ్ బి అధికారులా తో వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పరిష్కారం ఎంతవరకు ఇక్కడ ట్రాఫిక్ పోలీస్ ను ఏర్పాటు చేస్తే ఎవరి ప్రాణాలకు ప్రమాదం జరగకుండా ఉంటుందని తెలిపారు.



# భాజపా నిజాంపేట అధ్యక్షుడిగా బిక్షపతి యాదవ్

**కుత్బుల్లాపూర్, జూలై 16 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట శాఖ అధ్యక్షుడిగా బిక్షపతి యాదవ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని షాపూర్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్‌లో భాజపా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపైన పోరాడుతూ అందరిని కలుపుకొని పార్టీ నిర్మాణం చేయాలని సూచించారు. నియామక పత్రాన్ని అందుకున్న బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ పెద్దలకు, తన పేరును సిఫారసు చేసి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి భారతీయ జనతా పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విగ్నేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, భాజపా సీనియర్ నాయకులు వేషాల ధనంజయ, సుబ్బారావు, రచ్చ చక్రధర్, పద్మ ప్రసాద్, రవి యాదవ్, సచిన్, బాబు చౌదరి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బావను హత్య చేసిన కేసులో బామర్ధి రిమాండ్

**జవహర్ నగర్, జులై 16: నినాదం న్యూస్**
బావను హత్య చేసిన కేసులో బామర్ధిని జవహర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. అక్కను నిత్యం వేధింపులకు గురిచేస్తున్నడన్న కోపంతో బామ్మర్ధి కర్రతో దాడీ చేయడంతో బావ చనిపోయాడు. ఈనెల 13న రాత్రి మద్యం తాగొచ్చి భార్యను కొడుతుండగా అత్త అడ్డువచ్చింది. దీంతో కోపోద్రిక్తుడైన రాజుయాదవ్ ఇద్దరిని కొట్టాడు. విషయం కుమారుడు చందుగౌడు తెలియడంతో మా అక్క అమ్మను కొడుతావ అంటూ కోపంతో కర్రతో రాజుగౌడు కొట్టాడు. తీవ్రగాయాలపాలైన రాజుగౌడ్ను స్థానిక హాస్పిటల్కు తరలించగా, పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలుపడంతో గాంధీ దవాఖానాకు తరలించారు. చికిత్స పొందుతూ రాజుగౌడ్ మరణించారు. రాజుగౌడ్ కుటుంబసభ్యులు జవహర్ నగర్ పోలీస్స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బామ్మర్ధి చందుగౌడ్ను అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

# అక్రమాలు తొలగిస్తూ ప్రభుత్వ భూములకు రక్షణ కల్పిస్తున్నాం

## రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి

**కాప్రా / జవహర్ నగర్, జులై 16: నినాదం న్యూస్,**
ప్రభుత్వ భూముల్లో అక్రమంగా గుడిసెలు వేస్తూ అక్రమించాలని చూస్తున్న కట్టడాలను కూల్చివేస్తూ సర్కారు భూములకు రక్షణ కల్పిస్తున్నామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రెవెన్యూ సిబ్బందితో కలిసి మంగళవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ చిన్నపాటి గుడిసెలు, కర్రలను పెడుతూ సర్కారు భూములను కాజేయాలని అక్రమార్కులు చూస్తున్నారని, ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



అక్రమంగా నిర్మిస్తున్న గుడిసెలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

# శ్రీ రామ్ నగర్ కాలనీలో కార్పొరేట్ పాదయాత్ర



**అల్వాల్, జూలై 16 (నినాదం న్యూస్)**
అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి రాంనగర్ కాలనీలో అధికారులతో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ పారిశుద్ధ్య వ్యవస్థను బాగుపరచాలని, కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని కాలనీవాసులు కార్పొరేటర్‌కు విన్నవించుకున్నారు.

రోడ్లకు ప్యాచ్ వర్క్ వేయాలని, దోమల బెడద నుండి కాపాడాలని కాలనీ మొరపెట్టుకున్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా ఎంటమాలజి సిబ్బంది నీ అప్రమత్తం చేసి ఫాగింగ్ చేయాలని సూచించారు. రాంనగర్ కాలనీలో పార్కు సంబంధించిన స్థలమును దళారుల చేతిలో పడకుండా ఫెన్సింగ్ వేయాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ లక్ష్మి, ,ఎంటమాలజిస్ట్ అనిల్ కుమార్, టౌన్ ప్లానింగ్ సాయి, మహేందర్, ఏఎస్ఎఫ్‌లు భాస్కర్, వెంకటేష్, కాలనీ వాసులు ప్రకాష్, రాజశేఖర్ రెడ్డి, వేణు కుమార్, బాలసుబ్రహ్మణ్యం, సందీప్, స్థానిక నాయకులు వి.ఎన్.రాజు, మల్లేష్ గౌడ్, గిరి, యాదగిరి గౌడ్, కన్నా గౌడ్, సాజిత్, అరుణ్, అజయ్ రాహుల్ సుమన్, పోచయ్య, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలి

**భీమదేవరపల్లి జూలై 16 (నినాదం న్యూస్)**
తల్లిదండ్రులు తమ చిన్నపిల్లలను ప్రవేట్ స్కూళ్లకు పంపవద్దని అంగన్వాడి స్కూల్ లోకి పంపాలని భీమదేవరపల్లి మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్. సుశీల తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి వెంట ప్లకార్డులతో ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ వేలకు వేలు వెచ్చించి ప్రైవేట్ స్కూళ్లకు పంపవద్దని ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అంగన్వాడి స్కూళ్లలో విద్యతోపాటు ఆటపాటలు ఉంటాయని తెలియజేశారు.



# మోగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల నగారా

**భీమదేవరపల్లి జూలై 16 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ చైర్మన్ ఎన్నిక కొరకు ఎన్నికల షెడ్యూల్ విడుదలవగా నామినేషన్ ప్రక్రియ ఈనెల 20తో ముగియనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు పనిచేసిన యువజన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు అసెంబ్లీ నియోజకవర్గ చైర్మన్ గిరి కొరకు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. అసెంబ్లీ చైర్మన్గా ఎన్నికైతే పార్టీలో రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ప్రయత్నాలు తీవ్రతరం చేస్తున్నారు. భీమదేవరపల్లి మండలం నుండి ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గ చైర్మన్ అభ్యర్థిత్వం కొరకు నలుగురు అభ్యర్థులు సిద్ధమవుతుండగా మరికొంతమంది ఆశావహులు కూడా ముందుకు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. ఈ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు నూతన సభ్యత్వ నమోదు కూడా మొదలైంది. ఆగస్టు 5 తో ఎన్నికల ప్రక్రియ మొదలై సెప్టెంబర్ వరకు కొనసాగనుంది.



# చెన్నారంలో అంగ రంగ వైభవంగా పీర్ల పండుగ

**పాలేరు జూలై 16(నినాదం న్యూస్)**
నేలకొండపల్లి: మండలం చెన్నారం గ్రామంలో ముస్లిం సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న పీర్ల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పీర్ల పండుగకు ముజేవార్లుగా వహించిన ముస్లిం పెద్దలు ఎస్.కె మదర్, ఎస్ సైదులు, ఎస్ కే హాసన్, ఎస్ కే మోదిన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. యువకులు పీర్లను మోస్తూ అగ్నిగుండంలో దూకుతూ అస్సైదూల ఆడుతూ గ్రామంలో ప్రతి వీధికి పీర్లను తిప్పుతూ గ్రామంలో డప్పు చప్పుళ్లతో ఊరేగింపు గా వెళ్తుంటే చెన్నారం గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో పీర్లను ముద్దాడి మొక్కులు మొక్కుకున్నారు. గ్రామ ప్రజలు ఆనందోత్సాహాల నడుమ యువకులు పీర్లను ఎత్తుకుని ఊరంతా తిరుగుతూ ఉంటే గ్రామంలో మహిళలు పీర్లు ఇంటి ముందుకు రాగానే పీర్లను ఆపి పరి శుభ్రమైన నీటితో పీర్ల ముందు నీళ్ళు పోసి పీర్లను కళ్ళకు హత్తుకుని ప్రజలంతా శుక శాంతులతో ఉండాలని కోరుకుంటూ. నిప్పుల సాంబ్రాణితో బండారిని నుదుట మీద రాయించుకోని కుటుంబంలో బాధలు ఉంటే కష్టాల్లో మా కుటుంబాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు. గ్రామంలో అన్ని కులాల వారు పీర్ల మొక్కి పండుగ ప్రశాంత వాతావరణంలో జరిపారు.

# పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

**మునగాల,జూలై 17 (నినాదం న్యూస్):**

మధ్యాహ్నా భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, గుడ్లను ప్రభుత్వమే పాఠశాలలకు పంపిణీ చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నా భోజన కార్మికుల సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ... మధ్యాహ్నా భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న బిల్లులు రాక నెలల తరబడి అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట వండి పెడుతున్నారని, ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని,తెచ్చిన అప్పుల వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారంలో మూడుసార్లు గుడ్లను పెడుతున్నారని మార్కెట్ లో గుడ్డు ధర ఏడు రూపాయలు ఉండగా ప్రభుత్వం ఇచ్చే రేటు గుడ్డుకు సరిపోవటం లేదని అదనపు భారం కార్మికుల పైన పడుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ఏ విధంగానైతే గుడ్లను ప్రభుత్వమే సరుఫరా చేస్తుందో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు గుడ్లను సరఫరా చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నా భోజన కార్మికులు కిన్నెర సరోజన,ఎల్ స్వప్న,జి ధనమ్మ,మనీ,రంగమ్మ,అరుణ, సరోజిన, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వాడ వాడల పోచమ్మ తల్లి ఘటం ఊరేగింపు

**అల్వాల్, జూలై 16 (నినాదం న్యూస్)**

ఓల్డ్ ఆల్వాల్లోని పోచమ్మ తల్లి ఘటమును వాడవాడలా ఘనంగా ఊరేగింపు చేశారు. ముందుగా కుమ్మరి వారు .ఈ ఘటమును ఊరేగింపు చేయుట ఆనవాయితీగా వస్తుందని కుమ్మరి రామన్ కోల్ వీరేశం తెలిపారు. అల్వాల్ ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, ఆర్ లక్ష్మణ్ దశరథ ,చిన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లిలో పామ్ ఆయిల్ పంట కొనుగోలు కేంద్రం

**భీమదేవరపల్లి జూలై 16 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటి ఆవరణలో మంగళవారం కే ఎన్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ తోటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, 100% భరోసా కల్పిస్తుందని అన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాలో 7500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు అవుతున్నాయని అన్నారు.

సాగు చేసే రైతులకు మద్దతు ధర కోసం టన్నుకు రూ.15,000/-లు అందించాలని కేంద్ర ప్రభుత్వంపై వివిధ రాజకీయ పార్టీలు ఒత్తిడి తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం ఫాం ఆయిల్ ధర టన్నుకు రూ.13,000/- వరకు ఉందని అన్నారు. కె.యన్ బయోసైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కుశాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి 500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఫాం ఆయిల్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూమిని కెటాయిస్తే ఈ ప్రాంతంలో ఫాం ఆయిల్ ఫ్యాక్టరిని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు త్వరలోనే సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిదులతో సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జైన్ కంపెని జనరల్ మేనేజర్ స్టేట్ టెక్నికల్ హెడ్ యస్. భవాని ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు ఫాం ఆయిల్ తోటలకు తీసుకోవలసిన యాజమాన్య పద్దతులు, డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని రైతులకు వివరించారు. అనంతరం ఇప్కో ఫీల్డ్ ఆఫీసర్, హనుమకొండ జె. అక్షయ్ రెడ్డి ఇప్కో కంపెని వారు ములుకనూరు సంఘానికి ఇచ్చిన రెండు డ్రోన్ల పని తీరు గూర్చి వివరిస్తూ, వాటిని సంఘ సభ్యులకు అందుబాటులో సంఘం ప్రధాన కార్యలయంలో అందుబాటులో ఉంచామని, రైతులు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారిణి మానస, మండల వ్యవసాయ అధికారి యం.డి అఫ్జల్ పాష, సంఘ జనరల్ మేనేజర్ యం. రాంరెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు, సంఘ వ్యవసాయ అధికారులు మరియు సంఘ సభ్యులు, ఎల్కతుర్తి మండల ఆయిల్ ఫామ్ రైతులు ఎడ్ల రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.




# నేడు మంత్రులు శ్రీధర్ బాబు, కృష్ణారావు రాక

**మహేశ్వరం, జూలై 16 (నినాదం న్యూస్)**

నేడు రానున్న మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పరిధిలోని కేజీబీవీ పాఠశాల ప్రారంభోత్సవానికి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన మంత్రులు ఎమ్మెల్యేలు ప్రారంభం చేయబోతున్నారని కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మండలలోని నాయకులు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, యువత అధ్యక్షులు, కార్యదర్శులు తెరాస శ్రేణులు సర్పంచ్ బృందం తదితరులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## కుత్బుల్లాపూర్‌లో కిరాణా షాపులో గంజాయి చాక్లెట్లు

**కుత్బుల్లాపూర్, జూలై 16 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లెనిన్ నగర్ లో విశ్వసనీయ సమాచారంతో బాలనగర్ ఎస్ఓటి పోలీసులు దాడులు చేసి పెద్ద మొత్తంలో మంగళవారం గంజాయి చాక్లెట్లను స్వాదీనం చేసుకున్నారు. స్కూల్ విద్యార్థులే టార్గెట్‌గా కిరాణా షాపులో గంజాయి చాక్లెట్లు మహిళ విక్రయిస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. కిరాణం షాప్ ముసుగులో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న సునీతదేవి గోస్వామిని అదుపులోకి తీసుకున్నారు.

## ఆటో డ్రైవర్లకు రెండు రోజులు జైలు శిక్ష

**కుత్బుల్లాపూర్, జూలై 16 (నినాదం న్యూస్)**

మద్యం మత్తులో గొడవపడిన ఆటో డ్రైవర్లకు జైలు శిక్ష పడిందని కంచన్ బాగ్ పోలీసులు మంగళవారం తెలిపారు.వివరాల్లోకి ఈనెల 12న కంచన్ బాగ్ లోని పీనల్ బండ కూడలి వద్ద మహ్మద్ ఖయ్యూమ్, ముదావత్ రమేష్ మద్యం తాగి గొడవపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ కు పాల్పడ్డారని వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నాంపల్లి లోని 7వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

**కుత్బుల్లాపూర్, జూలై 16 (నినాదం న్యూస్)**

కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ కు చెందిన లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను 119వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మంగళవారం అందజేశారు. సుమారు 67 మందికి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాల ద్వారా ఎంతో మంది పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

## కంటోన్మెంట్ సీఈవోని కలిసిన ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, జూలై 16 (నినాదం న్యూస్)**

కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, అధికారులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం సమావేశం అయ్యారు. వర్షాకాలంలో కంటోన్మెంట్ పరిధిలో తీసుకుంటున్న చర్యలపై వివరాలను తెలుసుకున్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. అలాగే పెండింగ్ అభివృద్ధి పనులపై అరా తీశారు. త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్ని పనులు ఎంత శాతం పూర్తి అయ్యాయని వివరాలు తెలుసుకున్నారు.

